# పరమ పూజ్య లాలాజీ మహారాజ్ గారి జన్మదిన (బసంత్ పంచమి)మున సోదరి మాధవి గారి ప్రసంగము:

మనందరినీ ఆయన అపార కృపతో, వాత్సల్యముతో ఆధ్యాత్మిక మార్గమున ప్రగతి దిశగా తీసుకొనిపోవు మన పూజ్య సమర్థ గురుదేవుల (పూజ్య లాలాజీ మహారాజ్) జన్మదిన వేడుకలను పురస్కరించుకొని యిచ్చట సమావేశమైన నా ప్రియమైన సోదరీ సోదరులందరికీ నా హృదయపూర్వక వందనము.

మన ప్రియతమ గురువుగారు పూజ్య శ్రీ రామచంద్రజీ మహారాజ్ గారిది యెల్లప్పుడూ మానవాళి ప్రగతి కొరకై తపించు మరియు వారి ఆధ్యాత్మిక ఉన్నతికై సహకరించు చైతన్యస్థితి. ఆట్టి సహాయమును మనము పరిపూర్ణముగా పొందవలెనని మన గురువుగారు పదేపదే చెప్పియున్నారు. అందుకుగాను మన సహకారాన్ని అభ్యర్థించినారు.

మనకు అందించిన ధ్యాన పద్ధతులను సక్రమముగా పాటించుట ద్వారా మనకు మనమే సహకారము చేసుకొనెదము.
ఆధ్యాత్మికముగ యెదుగుటకు, మన ప్రగతి, అభివృద్ధి యెడల మనకే యిచ్ఛలేనిచో, గురువుగారి కృప మాత్రమే ఏమీ చేయజాలదు. ఇక్కడ మనము అలోచించవలసిన విషయము యేమిటంటే ఆధ్యాత్మిక మార్గమును మనమే యెంచుకొన్నాము. అయినప్పటికీ సాధనపై మనకు సుముఖత అంత సులభముగా అలవడదు. ఈ సుముఖత సహజముగా అలవడినచో మనయొక్క సాధన తీవ్రతరమౌతుంది.

సాధనాపరమైన యిట్టి తీవ్ర తపన కలిగినంతనే గురువుగారు మనకు ఉన్నత ఆధ్యాత్మిక స్థితులను ప్రసాదించ గలుగుతారు. ఈ తపన పెంపొందించుకొనటము మనము చేయవలసిన మొదటి పని. అదే మన ప్రథమ కర్తవ్యము కూడా. దీనివలన మనకు సహాయపడాలని తపించే మన గురువుగారి తోటి ఆయన పనిలో సహకరించగలుగుతాము. ఆయన మనలను ముందుకు నడిపించుటకు సిద్ధముగా వున్నా మనము సాధన ద్వారానే యిది చేయగలము.

ఆధ్యాత్మిక మర్గములో మనకు తప్న కలిగియున్న యెడల మన వంతు సహకారము మనము చేయుట సాధ్యపడుతుంది./ అందుకుగాను పూజ్య బాబూజీ

గారు యిలా అంటారు.

"అందరూ గురువు దొరకటము కష్టము అంటారు కానీ నా అనుభవములో మంచి శిష్యుడు దొరకడము కూడా అంతే కష్టము".
ఆప్తవచనము వలనో, సత్‌సంస్కార ఫలితముగానో, సమర్థ గురువు కృపవలనో యిట్టి ఆధ్యాత్మిక మార్గము మనకు దొరికింది. లేనిచో యిటువంటి విషయము మన దృష్టికి కూడా వచ్చి ఉండెడిది కాదు. ఆధ్యాత్మిక పథములో సాధకుల అనుభవములో ఈ తపన నిరంతరము అదే తీవ్రతతో కొనసాగించుట అనునది క్లిష్టమైన అంశము. దీనికి కారణములను విశ్లేషించిన కొన్ని విషయములు మన స్ఫురణలోనికి వస్తాయి.

వైరాగ్యము అంత సులువుగా అలవడే స్థితి కాదు. మన మనసు భగవదాపేక్షపైనే కాకుండా లౌకిక విషయాలపైన కూడా అదేవిధముగా సమమైన మక్కువ చూపుతూ వుంటాము. మనము సరిగా ధ్యానము చేయుట ద్వారా మనకు కలిగే అనుభవము వలననే మనలో భగవదాపేక్ష క్రమముగా అభివృద్ధి చెందుతుంది. కాని పలుసార్లు మన కోరికలకే కాక మనకు సంబంధించిన వారి కోరికలకు కూడా మనము బానిసలమవుతూ వుంటాము.

అభ్యాసీ పాత్ర గురించి చెపుతూ మొట్టమొదటిగా non-attachment అలవరచుకోవటము సాధనలో 1st step అని చెప్పియున్నారు. దీనిని అలవరచుకొనుటకై కొన్ని సూచనలను కూడా యిచ్చియున్నారు. వాటిలో భాగముగా ధర్మ కతృత్వ భావన (trustee ship) మరియు గురువు గారే కతృత్వ, జ్ఞాతృత్వ మరియు భోతృత్వ అనే భావనతో వ్యవహరించటము మనకు సంబంధించిన వారి యెడల మరియు చేయు ప్రతి చర్య గురువుగారిచే ఆదేశింపబడినవిగా భావించి చేసినచో విపరీతమైన మమకార బంధమునకు లోనుగాక తగినంతమేరకే వుండి మన ప్రవర్తన సమత్వరీతిలో వుంటుంది. మన ప్రతి చర్య due attachmentతో కూడినదై యుండుటవలన అమితమైన క్లేశమునకు కానీ, ఆనందమునకు కానీ లోనుగాక సమత్వస్థితిలో వుంటాము. మన కర్తవ్యముగా భావించి చేస్తాము. గురువుగారి పట్ల అనురాగము పెంచుకొనిన undue attachment సహజముగా తగ్గును.

మన గురువుగారి కృపను పొందుటకు మన హృదయము (vessel)యొక్క

సామర్థ్యము (capacity) అధికముగా వుండాలి అని పలు సందర్భాలలో చెప్పియున్నారు. కొంత వైరాగ్య స్థితి అలవడితేగాని యిది సాధ్యము కాదు. ఎంతమేరకు మనలో వైరాగ్యస్థితి అధికమౌతుందో ఆ మేరకు
మన హృదయము యొక్క సామర్థ్యము కూడా పెరుగుతుంది. అనగా హృదయములో కాంతిలేని దివ్యజ్యోతిపై ధ్యానము చేసినప్పుడు మనమనస్సు సహజముగా, సులువుగా నిమగ్నత పొందుతుంది. త్వరితగతిన అభివృద్ధి చెందుటకు యిది మనకు దోహదకారి కాగలదు. దానికై మనము సహకరించవలసిన అవసరము ఎంతైనా వుంది. Yielding attitude కలిగియుండాలి.

కాంతిలేని దివ్యజ్యోతి అను ధ్యన వస్తువును మనకు సూచించి గురువుగారు యిది ఇంద్రియాతీతమైనది కావున yielding అవసరము అని చెప్పకనే చెప్పియున్నారు. Contentment కలిగియున్న యెడల విపరీతమైన రాగద్వేములకు లోనుగాక నిర్మల మనస్కులమై పవిత్రతను సంతరించుకొంటాము. పవిత్రత లోపించినట్లైతే సాధనపట్ల కొంత విముఖత కలుగుతూ వుంటుంది. ఎందుకనగా ఎక్కువ శాతము మన భావశైలి నిమ్నస్థాయి వైపునకే పోతూ వుంటుంది. అటువైపుకే లాగడము(pull) ఎక్కువగా వుంటుంది.

A concious effort to sacrifice the Lower natrue and live at Upper Heart has to be made.
దీనికి మనకు మనము సహకరించుకోవలెననిన సాధన చేయుట
ఒక్కటే మార్గము. మనము సహకరించనిదే గురుదేవులు మనని pull చేయలేరు. నిమ్న(lower) స్థాయి చైతన్యము నుంచి మానవ చైతన్య స్థాయికి దానినుంచి దివ్య చైత్య స్థాయికి transform కావాలి అనే ఒక అవగాహన కలిగి దానికై కృషి చేయాలి. దానికి అనుకూలమైన మార్గమే అవలంభించాలి.

It is not a miracle. రాతి బొమ్మను బంగారు బొమ్మ చేసే ఒక ప్రక్రియ కాదు. Assiduous గా క్షాళన చేయుటవల్ల మన ధ్యాన మార్గము సుగమతరమౌతుంది. సాధనలో భాగముగా వ్యక్తిగత సిట్టింగు తీసుకోవటము, సత్సంగముకు క్రమముము తప్పకుండా వెళ్ళటము వలన మన సాధనపై మిక్కిలి ప్రభావాన్ని చూపుతుంది. మనది సహాయ సహిత ధ్యానము మనంతట మనము సాధన చేయుట

సులభతరమైన విషయము కాదు. మన గురువుగారి సహాయము ప్రాణాహుతి రూపమున ఈ (వ్యక్తిగత సిట్టింగు, సత్సంగము) సందర్భాలలో మనము పొందుతాము. ఉన్నతమైన వివేక జ్ఞానము మనకు ప్రసాదించబడుతుంది.

వాలాయతికి వెళ్ళినంత మాత్రమున సత్సంగములలో గాని వ్యక్తిగత సిట్టింగులలో గాని ప్రాణాహుతి ప్రభావాన్ని అధికముగా పొందలేము. దీనికి సుముఖత, సహకారము

మరియు openness చాలా అవసరము. Openness అనగా ఏమిటి అనే ప్రశ్న వేసుకుంటే ప్రధమముగా సాధనలో కలిగే అనేక అనుభవాలు, ఎదుర్కొనే యిబ్బందులు సూక్ష్మముగ గ్రహించి దినచర్యలో వ్రాసుకొనవలెను. మనము వున్న స్థితిలో దశాదేశములు యెంతమేరకు పాటించగలుగుతున్నాము అనే బేరీజు వేసు కోవటము చాలా ముఖ్యము. ప్రశిక్షకునితో మన సాధనలో కలుగు ఆటంకాలు విపులముగా చర్చించవలెను మరియు దానిని అధిగమించవలెను అనెడి అవగాహనతో, తీవ్ర తపన కలిగి ప్రాణాహుతి సహాయము పొందిన, అది మనలో చురుకుగా పని చేయును.

ప్రాణాహుతి ప్రభావము మనలో మార్పును కలుగజేస్తుంది. బాహ్యాపరముగా కూడా గమనించినట్లైతే మనలో ఒక భౌతిక మరియు మానసిక క్రమశిక్షణ అలవడుతుంది. సిట్టింగులకు, సత్సంగములకు సమయానికి వెళతాము. ఇది చాలా ముఖ్యమే కాక కనీస మర్యాద కూడా. ఒక తీరును పాటించి కూర్చునే ప్రయత్నము చేస్తాము.

Mutual co-operation is a natural bi-product of interdependancy. మైత్రి, ప్రేమ, కరుణ, క్షమ, స్నేహ పూరిత హృదయము సహకారము యొక్క వివిధ రూపాంతరాలు.

- క్షమ అనేది సేవ సహకారము ద్వారా ప్రకటించబడుతుంది.
- ప్రేమపూరిత హృదయము సోదర భావము కలిగి వుంటుంది. దానిలో భాగముగా సాధనలో భాగమైన 9 గంటల ప్రార్థన సంకల్పముతో కూడి చేస్తాము.

ఆధ్యాత్మికముగా మనము ఎంత యెదిగాము అని తెలుసుకొనుటకు ఈ ప్రార్థన పట్ల మనకు ఎంత తీవ్రతవుందో దానిని బట్టి ఉంటుంది. ఇది ఒక కొలమానము. ఎందుకనగా మన తోటివారి ఆధ్యాత్మిక వున్నతికొరకు మనము ఈ ప్రార్థనను

చేస్తాము కాబట్టి. మానవ జీవన విధానానికి సంఘీభావము, సహకారము మూల సూత్రముల వంటివి.

ఆధ్యాత్మికముగా యెదిగిన వారిలో నా పనివేరు నీ పని వేరు, నా లక్ష్యమువేరు నీ లక్ష్యము వేరు అనే భేదము కాని అలోచన గాని లేక యితరులకొరకై కృషి చేస్తూ వుంటారు. వారి వున్నతికై తమ సహకారాన్ని అందిస్తారు. సాధకులలో ప్రేరణ కలిగిస్తారు. వారి సమక్షమున మనము foment అవుతాము. ఇది గురువు గారి ఆశయమువైపుకు సాగు మార్గము.

ఎవరో చెప్పారని గాక నా ఆధ్యాత్మిక పురోగతికి నేను చేయాలి అనే స్థిర సంకల్పము కలిగి ఉందురు. ఎందుకనగా వారి సాధన వారికొరకై గాక యితరులకు కూడా మేలు చేయును కావున బహిర్గతముగా కాక అంతర్ముఖముగా ఏర్పడు ఈ ప్రేరణవలన వివేకముతో కూడి సాధన స్థిరముగా చేస్తాము.

మన సాధన అప్పుడు concious awarenessతో కూడినదై వుంటుంది. అంటే మనయొక్క అసహాయ స్థితి యెరుకలో వుండి గురువు గారిపై ఆధారపడటమే సులభమార్గమనే జ్ఞానము అంకురిస్తుంది.

- మన ప్రార్థన ఫలవంతముగా వుంటుంది. It becomes meaningful and dynamic. గురువు గారి కృప మనకు అర్థమౌతుంది. దీనివలన కృతజ్ఞతా భావము పెరుగుతుంది. ఒక సందర్భముగా బాబూజీ గారు యిలా చెప్పియున్నారు.

"When the thought of co-operation springs up in the mind of abhyasi It is the 1st step of Surrender".(SS

ఈ స్థితిలో వున్నపుడు నిబంధనతో గాక సహజముగా సాధనపై మక్కువతో చేస్తాము. గురువుగారు, I want capable men and women అని చెప్పారు. అంటే మనందరినీ అయన ఆశయమైన transformation of Man అనే దైవ కార్యములో మనమూ సహకరించవలెనని. ఇది సుసాధ్యము చేయుటకు మన వంతుగా మన ప్రవర్తనలో, ఆలోచనా సరళిలో మార్పు రావాలి. (ie.) Outaward behaviourలో change రావాలి. దానికనుగుణముగా mould అవాలి.

పూజ్య లాలాజీ గారు దీనికి మార్గముగా

- Be polite to others
- respect for Elders and love and affection for children
- Be courteous in your dealings
- Honest living.   etc.

సాధనా పరముగా గురువుగారు నాలో ఈ అలోచనలను కలుగజేసినారు.

- breed good thoughts
- మన లక్ష్యము నిరంతరము గుర్తుంచుకొని ఆ దిశవైపుగా సాధన చేయుట.
- మితతత్వము అలవరచుకొనుట.
- అవగాహనతో regularగా సాధన చెప్పబడిన విధముగా చేయుట.
- Due attachment పెంపొందించుకొని ధర్మకర్తగా సేవచేయుట
- అనుకూలస్య సంకల్పము, ప్రతికూలస్య వర్జనము చేయుట
- Understand Master as doer, knower and enjoyer.
- దశాదేశములు మన జీవన విధానముగా యేర్పరచుకొనుట.
- సిట్టింగులు, సత్సంగములు క్రమము తప్పకుండ తీసుకొనుట మొదలగునవి.

Divinity wants us to be united and work in a harmonious way.

కాబట్టి యితర అలోచనలకు తావీయక ఆయన కార్యములో పాల్గొంటూ సమైక్యత, సహకారములతో స్థిరముగా, సంతోషముగా సత్యపధమార్గములో సాధన చేస్తూ ఆయన అవ్యాజమైన ప్రేమ, అపార కృపకు పాత్రులమగుదుము గాక అని ప్రార్థిస్తూ.